
సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

## గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ శ్రేణులు పని చేయాలి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్19 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని వాసవీభవన్‌లో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ వార్డు ఇన్‌చార్జిల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. స్వరాష్ట్రంలో పదేండ్లలో మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో సీసీ రోడ్లు, మిషన్ భగీరథతో ప్రతి ఇంటికీ నల్లాల ద్వారా తాగునీటిని అందిస్తుండడంతో మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు. పట్టణంలో రోడ్లను వెడల్పు చేసి ప్రధాన కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. వార్డుల్లో పార్కులు ఏర్పాటు చేయడం వల్ల ఆహ్లాదకర వాతావరణం నెలకొందన్నారు. దాంతో పాటు పట్టణంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి క్రీడాభివృద్ధికి పాటుపడినట్లు చెప్పారు. స్థానిక ఏరియా ఆస్పత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కేసీఆర్ కళాభారతి వేదిక చూడ ముచ్చటగా ఉందన్నారు. గిరిజన భవన్, అంబేద్కర్ భవన్ ఆయా వర్గాల ఆత్మగౌరవానికి సూచికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. తెలంగాణ రాకముందు వచ్చిన తరువాత మిర్యాలగూడ పట్టణంలో జరిగిన అభివృద్ధి తీరును ప్రజలకు కార్యకర్తలు వివరించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మిర్యాలగూడలో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలనని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే భాస్కర్‌రావు, జయ దంపతులు, కుమారులు చైతన్య, సిద్ధార్థతో కలిసి పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో అడవిదేవులపల్లి

కోటి రూపాయలతో ప్రధాన రహదారి నిర్మాణం
అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు


అడవిదేవులపల్లిలో నిర్మించిన కస్తూర్బా పాఠశాల భవనం

అడవిదేవులపల్లి, అక్టోబర్ 19 : ఒకప్పుడు అన్ని రంగాల్లో వెనుకబడిన అడవిదేవులపల్లి.. స్వరాష్ట్రంలో అభివృద్ధిలో దూసుకెళ్తున్నది. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రత్యేక శ్రద్ధ వహించడంతో మండల కేంద్రం రూపురేఖలు మారిపోయాయి.

### మౌలిక వసతుల కల్పన

అడవిదేవులపల్లిని గత పాలకులు పట్టించుకోకపోవడంతో కనీస వసతులు కరువై ప్రజలు అవస్థలు పడ్డారు. తెలంగాణ ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి ద్వారా అధిక నిధులు విడుదల చేశారు. రూ.13 లక్షలతో వైకుంఠధామం, రూ.2.40 లక్షలతో సెగ్రిగేషన్ షెడ్, రూ.3 లక్షలతో పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేశారు. దాంతో పాటు రూ. 60 లక్షలతో అన్ని వార్డుల్లోని అంతర్గత రోడ్లను సీసీగా మార్చారు. ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్‌తో ప్రతి ఇంటికీ వెళ్లి నిత్యం చెత్తను సేకరిస్తూ డంపింగ్ యార్డుకు తరలిస్తుండడంతో గ్రామం పరిశుభ్రంగా మారింది.


అడవిదేవులపల్లిలో నిర్మించిన ప్రధాన రోడ్డు

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

మండల కేంద్రంలోని హరిజనవాడలో ఉన్న ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.75,65,880తో పాఠశాలకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టడంతో పాటు మౌలిక వసతులు కల్పించింది. పాఠశాలను కార్పొరేట్‌కు దీటుగా రూపొందించడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాంతో పాటు మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించారు.

### సీసీగా ప్రధాన రోడ్డు

అడవిదేవులపల్లి నుంచి మిర్యాలగూడ వెళ్లే ప్రధాన రహదారి నుంచి బస్టాండ్ వరకు సుమారు 400 మీటర్ల రోడ్డు పూర్తిగా గుంతలమయంగా, ఇరుకుగా మారడంతో ప్రజలు, వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రోడ్డు నిర్మాణానికి రూ. కోటి మంజూరు చేయించారు. ప్రభుత్వం అందించిన నిధులతో రోడ్డును పూర్తిస్థాయిలో సీసీగా మార్చారు. రోడ్డు కూడా వెడల్పు చేయడంతో ప్రజల ఇబ్బందులు తీరాయి.

### ఎమ్మెల్యే సహకారంతో సౌకర్యాలు కల్పిస్తున్నాం



మండల కేంద్రంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ప్రభుత్వం అందించిన నిధులతో కొత్త ప్రభుత్వ భవనాలు, సీసీ రోడ్లు, పల్లెప్రకృతివనం, కంపోస్ట్ షెడ్, వైకుంఠధామం నిర్మించాం. పాఠశాలలకు మరమ్మతులు చేపట్టాం. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందిస్తున్నాం.

– కొత్త మర్రెడ్డి, సర్పంచ్, అడవిదేవులపల్లి

## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీటీసీ మృతి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్19 : మండలంలోని కొత్తగూడెం వద్ద అద్దంకి–నార్కట్ పల్లి ప్రధాన రహదారిపై గురువారం బైక్‌ను లారీ ఢీకొనడంతో మాజీ ఎంపీటీసీ నారబోయిన లూర్థమ్మ(65) మృతి చెందారు. రూరల్ ఎస్‌ఐ దోరేపల్లి నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లూర్థమ్మ, భర్త గార్నిస్‌తో కలిసి మిర్యాలగూడలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి బైక్‌పై బయల్దేరారు. కొత్తగూడెం వద్ద గుంటూరు నుంచి మిర్యాలగూడ వైపు వస్తున్న లారీ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో లూర్థమ్మ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త గార్నిస్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం, లూర్థమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి భర్త, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ మేరకు సుకే నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## వాషింగ్టన్‌లో బతుకమ్మ సంబురాలు

కోదాడ, అక్టోబర్ 19 : తెలంగాణ సంప్రదాయ పండుగైన బతుకమ్మను అమెరికాలోని వాషింగ్టన్‌లో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో కోదాడ ప్రాంత మహిళలు వారం రోజుగా ఆనందోత్సహాలతో జరుపుకొంటున్నారు. వేడుకలో మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని పెరిక భవన్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిర, కుమార్తె, కోడలు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీపీ పోకల శ్రీవిద్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీవిద్య

మాడ్గులపల్లి, అక్టోబర్ 19 : అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ పోకల శ్రీవిర్యారాజు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. వానకాలం సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలు ప్రస్తుతం కోతకు వస్తున్నాయని, ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ దండా జితేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సూదిరెడ్డి సుమలతాశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాలు

మిర్యాలగూడ, అక్టోబర్ 19 : పట్టణంలోని మినా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగరు నాగలక్ష్మీభార్గవ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను అలంకరించిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండీ. మహమూద్‌అలీ, వాసవీక్లబ్ అధినేత రాయపూడి భవాని, సందీపారెడ్డి, రమాదేవి, పద్మావతి, సంధ్యారాణి, వాణి, స్వాతి, భారతి పాల్గొన్నారు.


బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ నాగలక్ష్మి విద్యార్థినులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**షాపు అమ్మబడును**
ప్రకాశంబజార్‌లో బోయ్స్& మెన్స్‌వేర్ అతి తక్కువ ధరలో అమ్మబడును . గ్లాస్ ఫర్నిచర్, గ్లాస్‌కౌంటర్స్, 2ACలు,CC Cameras, పార్టీషన్,ఇన్వర్టర్, కలవు.నల్లగొండ.9247272429
NLG-323440

**CHANGE OF NAME**
I MOHAMMED KHALEEL UR RAHAMAN S/O. MOHAMMED AFZAL H.NO.5-4-39/A, PYARASABAGH NALGONDA TOWN & DIST. IN MY PASSPORT NO: L5558248 MY SURNAME AND FATHER SURNAME TYPOGRPHICAL MISTAKENLY MENTIONED AS MOHAMMED KHALEEL UR RAHAMAN S/O. MOHAMMED AFZAL. MY CORRECT NAME IS MOHD KHALEEL UR RAHAMAN S/O.MOHD AFZAL AND HENCEFORTH I SHALL BE CALLED AS MOHD KHALEEL UR RAHAMAN FOR ALL PURPOSES.

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం.
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |